ఆకాశవాణిహైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25-3-2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నాగర్ కర్నూల్ జిల్లాలోని దోమలపెంట వద్ద పాక్షికంగా కూలిన SLBC సొరంగంలో చిక్కుకున్న ఏడుగురు సిబ్బందిలో ఈ రోజు మరొకరి అవశేషాలను సహాయక బృందాలు కనుగొన్నాయి.
2. పొరుగు రాష్ట్రాల నుండి మద్యం అక్రమ రవాణాను అరికట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుందని, ఫామ్‌హౌస్ మద్యం పార్టీలను నిషేధించిందని ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.
3. తమ ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి డి శ్రీధర్ బాబు - శాసన సభలో తెలిపారు.
4. ఢిల్లీలో జరిగిన ఖేలో ఇండియా పారా గేమ్స్ 6వ రోజున, పారా షూటర్లు, పవర్ లిఫ్టర్లు వారి నైపుణ్యం, పోరాట పటిమ ప్రదర్శించారు.

--------------------------------

**SLBC**

నాగర్‌కర్నూల్ జిల్లా, దోమలపెంట SLBC సొరంగ ప్రమాదంలో 32వ రోజు రెస్క్యూ బృందాల సహాయక చర్యలో రెండవ మృతదేహాన్ని వెలికి తీసినట్లు - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్లడించారు. మృతుడు - ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టు

ఇంజనీర్ మనోజ్ కుమార్ గా నిర్ధారించారు. దాదాపు 18 రెస్క్యూ బృందాలు, సొరంగంలోని 13.5వ కిలోమీటర్ సమీపంలో మినీ జేసీబీ ద్వారా మట్టిని, ఇతర శకలాలను తొలగిస్తున్న సందర్భంగా – మృతుడు - ప్రాజెక్టు ఇంజనీర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని కనుగొని వెలికి తీశారు. అనంతరం మృతదేహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, పోస్టుమార్టమ్ నిర్వహించిన తర్వాత ప్రత్యేక అంబులెన్స్ లో సొంతూరికి తీసుకెళతారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుడి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తారు. మిగిలిన 6 మంది కార్మికులను గుర్తించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

**------------ బైట్ కలెక్టర్ --------------**

**పీటీసీ-నాగర్ కర్నూల్**

--------------------------------

**JUPALLY**

గత BRS ప్రభుత్వం అనధికార "బెల్ట్ షాపులను" అనుమతించడం ద్వారా మద్యం ఆదాయాన్ని 2014లో 9 వేల కోట్ల రూపాయల నుండి 2023లో 34 వేల కోట్ల రూపాయలకు చట్టవిరుద్ధంగా పెంచిందని - ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. పొరుగు రాష్ట్రాల నుండి మద్యం అక్రమ రవాణాను అరికట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కఠినమైన చర్యలు తీసుకుందని, ఫామ్‌హౌస్ మద్యం పార్టీలను నిషేధించిందని పేర్కొన్నారు.

**------------ బైట్ జూపల్లి ------------**

కాంగ్రెస్ పాలనలో పెరుగుతున్న మద్యం అమ్మకాలపై అసెంబ్లీలో - బీఆర్ఎస్ ఎమ్మెల్యే - వేముల ప్రశాంత్ రెడ్డి - అడిగిన ప్రశ్నకు జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ బెల్ట్ షాపులు - కిరాణా దుకాణాలకు అనుబంధంగా ఉన్న చిన్న, లైసెన్స్ లేని అవుట్‌లెట్‌ల ద్వారా ఎక్సైజ్ ఆదాయాన్ని 25 వేల కోట్ల రూపాయలు పెంచిందని పేర్కొన్నారు.

**DESK**

------------------------

**SABITHA**

రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల మూసివేతపై శాసన సభలో తీవ్ర చర్చకు దారితీసింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పరస్పరం ఆరపణలు చేసుకున్నాయి. విద్యార్థుల ప్రవేశాలలో తీవ్ర నిర్లక్ష్యం, గురుకుల పాఠశాలల్లో అధ్వాన్నమైన పరిస్థితులకు సంబంధించి – బీఆర్ఎస్ - కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల రిజిస్ట్రేషన్ లేని కారణంగా కాంగ్రెస్ 1913 పాఠశాలలను, ఉపాధ్యాయ హేతుబద్ధీకరణ కారణంగా మరో 400 పాఠశాలలను మూసివేసిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభించబడ్డాయో స్పష్టత ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. శాసన సభ వ్యవహారాల మంత్రి డి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. BRS హయాంలో మూసివేయబడిన 79 పాఠశాలలను ఇప్పటికే తిరిగి తెరిచిందని, అయితే వ్యవస్థను పునర్నిర్మించడానికి సమయం పడుతుందని అన్నారు. గత

ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైందన్న శ్రీధర్ బాబు వాదనను BRS నాయకుడు హరీష్ రావు సవాలు చేశారు. BRS పాలనలో 26 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని గుర్తు చేశారు.

**DESK**

----------------------------

**CASE**

పార్టీ మారిన తెలంగాణ శాసనసభ్యుల అనర్హతకు సంబంధించిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో ఈ రోజు విచారణ జరిగింది. విచారణ తర్వాత, తీర్పు వచ్చే ముందు మరిన్ని వాదనాలు, పత్రాల దాఖలు అవసరమని పేర్కొంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం  తదుపరి విచారణను ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేసింది. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుకు పాల్పడ్డారన్న ఆరోపణలపై కేసు దాఖలైంది.

**DESK**

------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------------------

**BRS**

ప్రాంతీయ రింగ్ రోడ్డుతో సహా ఇతర ప్రధాన పనులను చేపట్టడంలో ప్రభుత్వ నిజాయితీ పై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సందేహాలు వ్యక్తం చేసింది. శాసన సభలో ఈ రోజు జరిగిన చర్చ సందర్భంగా బీఆర్ఎస్ శాసన సభ్యుడు మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... 2025-26 సంవత్సరానికి ప్రభుత్వం రోడ్లు భవనాల మంత్రిత్వ శాఖకు 5 వేల 935 కోట్ల రూపాయల కేటాయించిందని అందులో పనుల భాగం 4 వేల 935 కోట్ల రూపాయలని చెప్పారు. ఈ పనులకు 16 వేల 200 కోట్ల రూపాయలకు పైగా అవసరం ఉన్నప్పటికి ప్రభుత్వం 4 వేల 935 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందని 12 వేల కోట్ల రూపాయల భారీ లోటు మిగిల్చిందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 బడ్జెట్ లో రీజనల్ రింగ్ రోడ్డు కోసం 1525 కోట్ల రూపాయలు  కేటాయించారని కానీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రుల సందేహాలకు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానమిస్తూ ప్రధాన ప్రతిపక్షానికి ఆర్ఆర్ఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వారు గత ఎన్నికలకు ముందే ఓఆర్ఆర్ ని అమ్మేశారని బీఆర్ఎస్ ను విమర్శించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధానంగా సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ నియోజకవర్గాల్లో రోడ్ల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించిందని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

**MID-DAY**

----------------------

**RIJIJU-MINORITIES**

2047 నాటికి భారతదేశాన్ని స్వావలంబన దేశంగా మార్చడంలో మైనారిటీల సహకారం గణనీయంగా ఉంటుందని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్ర మైనారిటీల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి... మైనారిటీల విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరాన్ని వివరించారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, జొరాస్ట్రియన్లు వంటి ఆరు గుర్తించి వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని అన్నారు.

**NSD**

--------------------------

**KHELO INDIA**

ఢిల్లీలో జరుగుతున్న - ఖేలో ఇండియా పారా గేమ్స్ లో ఆరో రోజు - పారా షూటర్లు, పవర్‌లిఫ్టర్లు తమ నైపుణ్యాలను పోరాట పటిమను ప్రదర్శించారు. డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో - మిక్స్ డ్ 50 మీటర్ల పిస్టల్ SH1 విభాగంలో - ఆకాష్ బంగారు పతకాన్ని సాధించారు. ఇదే విభాగంలో - సంజీవ్ కుమార్ రజతం గెలుచుకోగా, రుద్రాంష్ కాంస్యం సాధించాడు. ఇలా ఉండగా జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఎలైట్ 80 కిలోల విభాగంలో - సందేశ బి.జి. స్వర్ణం గెలుచుకోగా, మురుగన్ రజతం, జైదీప్ కాంస్యం సాధించారు. భారత పారాలింపిక్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి జయవంత్ జి.హెచ్ ఆకాశవాణితో మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా పారా క్రీడలను ప్రోత్సహించడంలో ఖేలో ఇండియా పారా గేమ్స్ ప్రాముఖ్యతను వివరించారు.

---------- బైట్ జయవంత్ జి.హె ----------

**NSD**

---------------------------

**WEATHER**

తెలంగాణ అంతటా రానున్న వారం రోజులు పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు గరిష్ట ఉష్ణోగ్రతలలో చెప్పుకోదగిన మార్పేది ఉండదని ఆ శాఖ పేర్కొంది. రానున్న నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ పెరుగుతుందని ఆ శాఖ అంచనా వేసింది.

**PN**

---------------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------



**BRS:** The main Opposition Bharat Rashtra Samiti (BRS) expressed doubts over the government's sincerity in taking up major works including the Regional Ring Road (RR). BRS member and former R&B Minister Vemula Prashanth Reddy said in the Assembly during a debate today, that the government had allocated 5,935 crore rupees budget for R&B department for 2025-26 of which, works component

constituted 4,935 crore rupees. He said while the requirement is in excess of 16,200 crore rupees, the government had allocated 4,935 crore rupees leaving a huge deficit of 12,000 crore rupees. The development came at a time when the ongoing works were progressing at a snail's pace because of the pending bills. He expressed concern that 1,525 crore rupees was allocated for Regional Ring Road (RRR) in the current year's (2024-25) budget, but not a single rupee was released. R&B Minister Komatireddy Venkat Reddy replying to the former ministers doubts criticised the BRS claiming that the main Opposition had no moral right to speak about the RRR as "they have sold the ORR just ahead of the previous elections". He said BRS government focused mainly on developing roads in Siddipet, Sircilla and Gajwel constituencies (represented by T. Harish Rao, K.T. Rama Rao and K. Chandrasekhar Rao respectively). MIDDAY 17

**CASE:** The Supreme Court adjourned the hearing on the Telangana MLAs defection case to April 2. Following the hearing, the Supreme Court bench decided to defer the proceedings, stating that further arguments and documentation were required before reaching a verdict. The court has now set April 2 as the next date for the hearing. The defection case pertains to 10 BRS MLAs who allegedly switched Parties. DESK 5

**JUPALLI:** Excise Minister Jupalli Krishna Rao today alleged that the previous BRS government illegally increased liquor revenue from 9,000 crore rupees in 2014 to 34,000 crore rupees in 2023 by permitting unauthorized "belt shops." He stated that the Congress government has now taken strict measures to curb liquor smuggling from neighboring states and banned farmhouse liquor parties. Responding to BRS MLA Vemula Prashanth Reddy's query in the Assembly regarding rising liquor sales under the Congress regime, Rao claimed that the BRS government had inflated excise income by 25,000 crore rupees through illegal belt shops—small, unlicensed outlets attached to grocery stores. DESK 9

**SLBC:** Over a month after the partial collapse of Srisailam Left Bank Canal (SLBC) tunnel, multiple rescue agencies today found the remains of one of the seven missing personnel. The body of the missing worker was extricated from inside the site of the accident site. The victim was identied as Manoj Kumar, Project Engineer hailing from Uttar Pradesh. The body was found between the end point of loco and D2 officials said.. The mortal remains were shifted to Nagarkurnool district headquarters hospital for post mortem. The body is likely to be handed over to the family members for onward journey to Uttar Pradesh for the last rites. Nagarkurnool Collector Badavath Santosh said the government would hand over cheque of 25 lakh rupees towards the ex-gratia to the family members of the deceased. With this, two out of the eight missing workers have been extricated so far," the official said. PTC/NK 12

**KHELO-INDIA**: On the sixth day of the Khelo India Para Games in Delhi, para shooters and powerlifters showcased their exceptional skills and competitive spirit. At the Dr. Karni Singh Shooting Range, Akash secured the gold medal in the Mixed 50m Pistol SH1 category. In the same event, Sanjeev Kumar won silver, while Rudransh claimed bronze. Meanwhile, at the Jawaharlal Nehru Stadium, in the Elite 80kg category, Sandesha B. G. won gold, with Murugan securing silver and Jaideep claiming bronze. Speaking exclusively to Akashvani News, Secretary General of the Paralympic Committee of India, Jayawant G. H., highlighted the importance of the Khelo India Para Games in promoting para sports across the country. **NSD 9**

**WEATHER:** Dry weather is expected to prevail across Telangana for the next seven days. According to the Meteorological Centre in its daily weather report today said there will be no significant change in maximum temperatures today, but

a gradual increase of 2–3 degrees Celsius is expected over the next four days. Meanwhile, hailstorms were observed in isolated areas of Rangareddy, Vikarabad, and Narayanpet districts in the last 24 hours. Additionally, rainfall occurred at one or two places in the State during this period. The highest maximum temperature of 38.3 degrees Celsius was recorded in Adilabad yesterday, the report added. PN 8



**SABITHA:** The closure of several government schools in the State led to a heated debate in the Telangana Assembly today, with the BRS and Congress blaming each other. The BRS held the Congress government for sharp decline in student admissions and also poor conditions in Gurukul schools. The Congress has shut down 1,913 schools citing zero enrolment and another 400 due to teacher rationalisation," she said. The former minister demands clarity on how many schools were reopened after the Congress came to power. Raising concerns over declining student enrollment, she cited the government's own Socio-Economic Survey, which showed a drop from 23 lakh to 19 lakh students in government schools, while private school enrollment increased from 31 lakh to 36 lakh. e.Legislative Affairs Minister D Sridhar Babu defended his government, stating that education and health remained top priorities for his government. He said the government have already reopened 79 schools shut under BRS, but rebuilding the system will take time. However, BRS leader T Harish Rao challenged Sridhar Babu's claim that the previous government failed to recruit teachers. He highlighted during BRS regime, it appointed 26,000 teachers. DESK 16

**RIJIJU-MINORITIES:** Contribution of minorities will be substantial in making India a self-reliant nation by 2047. Union Minister for Minority Affairs Kiren Rijiju today said this while addressing a conference of State minorities in New

Delhi. Speaking on the occasion, the minister emphasized the need to prioritize the education and skill development of minorities. He said that the government is running several personalized schemes for the welfare of six notified communities, which include Muslims, Christians, Sikhs, Buddhists, Jains, and Zoroastrians. Rijiju urged all stakeholders of the State minorities commissions to intervene and identify important schemes for the wellbeing of minorities. Minister of State for Minority Affairs George Kurian inaugurated the conference this morning. NSD 10

**ADD JUPALLI:** The issue figured during the discussion on demands for grants in the Legislative Assembly today with Bharat Rashtra Samithi (BRS) member and former minister Vemula Prashanth Reddy alleging that State Government has targeted to raise 12,000 crore rupees higher than the 2024-25 year, through Excise duties. The Treasury Benches, however, dismissed the charge claiming that the government had resolved to check pilferages and arrest leakage in the Excise revenue for realising the targeted revenue. DESK 7



**ACCIDENTS:**Union Road Transport and Highways Minister Nitin Gadkari has said that over 60 percent of road accident deaths in the country happen in age group of 18 to 45. The Minister was addressing the 'AMCHAM's Technology Interventions for Road Safety: US-India Partnership' in New Delhi. Mr Gadkari underlined that country is losing three percent of its GDP due to road accidents. He emphasized the need for proper assessment of reasons behind road accidents before providing any solutions. Gadkari also underscored the Good Samaritans scheme of the government which provides a reward of 25 thousand rupees to people for helping accident victims. NSD 9

**HEADLINES**

1. Over a month after the partial collapse of Srisailam Left Bank Canal (SLBC) tunnel at Dommalpenta in Nagarkurnool district today rescue agencies found the remains of one of the seven missing personnel.

2. Excise Minister Jupally Krishna Rao says Congress government taken strict measures to curb liquor smuggling from neighbouring States and banned farmhouse liquor parties.
3. Union Minister for Minority Affairs Kiren Rijiju says contribution of minorities will be substantial in making India a self-reliant nation by 2047
4. On the sixth day of the Khelo India Para Games in Delhi, para shooters and powerlifters showcased their exceptional skills and competitive spirit.

**ORDER**

SLBC – JUPALLY –ADD JUPALLY – RIJIJU MINORITIES – SABITHA -

**BREAK**

BRS – CASE – ACCIDENTS – KHELO INDIA – WEATHER - OTHER ITEMS IF ANY….